కండ్లకలక కలకలం

చిన్నారులు, పెద్దలను కలవర పెడుతున్న వ్యాధి

ఒకరి నుంచి మరొకి వేగంగా వ్యాప్తి చెందుతున్న వైనం

కళ్లద్దాలు వాడుతూ జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ల సూచన

హైదరాబాద్,జూలై 31,ప్రభాతవార్త: భారీ వర్షాలతో ఓవైపు సీజనల్ వ్యాధులు డెంగీ, మలేరియా వంటి జ్వరాలు సోకుతుండగా తాజాగా కళ్ల కలత కలవరం రేపుతుంది. దీనిని పింక్ "ఐ" అని కూడా అంటున్నారు. సాధారణ బ్యాక్టీరియా లేదా వైరల్ ఇన్‌ఫెక్షన్ వల్ల ఈవ్యాధి సోకుతుందని వైద్యులు పేర్కొన్నారు. జలుబు కారణమైన వైరస్‌తో కండ్ల కలత వస్తుందని వారు తెలుపుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో వందలాదిమంది ఈవ్యాధి భారినపడుతున్నారని తెలుస్తుంది. వర్షాకాలం కావడంతో వాతావరణ పరిస్థితుల కారణంగా ఇన్‌ఫెక్షన్ సోకి కలత వస్తుందని ,గాలిలో ఎక్కువగా ఉండే తేమ బ్యాక్టీరియా కారణమవుతుందుని ,ఇది కళ్లను ప్రభావితం చేస్తుందని వైద్యులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఇది పాఠశాల చిన్నారుల్లో ఎక్కువగా ఉంటుంది. చాలా ఇళ్లలో ఇద్దరు ముగ్గురు బాధితులు ఉన్నారు. పెద్ద, చిన్న తేడా లేదు అందరూ దీని భారిన పడు తుం దన్నారు. బాధితులు కొందరు ప్రభుత్వ ఆసుపత్రులకు పరుగులు పెడుతుంటే, మరికొందరు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. పలువురు ముందు జాగ్రత్తగా మెడికల్ షాపుల నుంచి డ్రాప్స్‌తెచ్చుకుని వాడుతున్నారు. వాతావ రణ మార్పుల కారణంగా వైరస్ ప్రభావం ఎక్కువగా ఉండటం, ఒకరి నుంచి మరొకరికి సులువుగా వ్యాపించడంతో బాధితులసంఖ్య ఎక్కువగా ఉంటుంది.

లక్షణాలు.. కన్ను ఎర్రగా మారుతుంది. కంటి నుంచి నీరు కారుతుంది. కంటి రెప్పలు వాపు, ఉబ్బుతాయి. నిద్రించినప్పుడు కంటి రెప్పలు అంటుకుంటాయి. కంటి నుంచి పూసి రావడం,కంటి దురద, మంట వస్తుంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. మనపరిసరాల్లో (ఆఫీసులు, స్కూళ్లు, కళాశాలలు, ఆస్పత్రులు, ఇంటిలో) ఎవరైనా కండ్లకలక ఉండే వారికి దూరంగా ఉండాలి. వాళ్లు వాడిన వస్తువులు (టవల్స్, సబ్బులు, ఇతర వస్తువులు) తాకడం, వాడడటం చేయొద్దు. తప్పని పరిస్థితుల్లో తాకితే తరుమా చేతులను నీటితో శుభ్రం చేసుకోవాలి. కళ్లకలక వస్తే తప్పనిసరిగా కల్లద్దాలు ఉపయోగించాలి. అయితే ఇది చాలా సాధరణ కంటి జబ్బు, అయినా దీనిని మొదట్లోనే నివారిం చుకోవాలి. పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అయినా జాగ్రత్తలు పాటించాలి.కళ్లను మంచినీటితో శుభ్రం చేస్తే అరికట్టవచ్చు. పరిస్థితి తీవ్రతను బట్టి కంటివైద్యులను సంప్రదించాలి. యాంటీ బయోటిక్స్ "ఐ" డ్రాప్స్, లుబ్రికాటింగ్ "ఐ" వేసుకోవాలి.

ప్రమాదం అంచున

ఎస్.వి.నగర్ క్వార్టర్స్

అఫ్జల్‌గంజ్, జూలై 31 ప్రభాతవార్త: ప్రమాదం అంచున్న పురా నాపూల్ ఎస్.వి.నగర్ హరిజన అభ్యుదయ బస్తీ క్వార్టర్స్ ఉన్నాయి.ఎప్పుడు కూలితాయో తెలియని పరిస్థితి నెలకొంది.అక్కడి ప్రజలు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కు,బిక్కు మంటూ జీవనం సాగిస్తున్నారు.పాలకుల నిర్లక్ష్యానికి నిలువు దట్టంగా మారింది.కేవలం ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే వివిధ పార్టీల నాయకులు అటు తరువాత తిరిగి బస్తీ వైపు కన్నెతి చూడరని స్థానిక ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇటివల నుంచి కురుస్తున్న వర్షాలకు క్వార్టర్స్ రేలింగ్,ప్రహారి గోడలు విరిగి కింద పడ్డాయి.వర్షం నీరు పూర్తిగా శ్లాబ్ నుంచి వస్తున్నాయని వాపోతున్నారు.శిథిలావస్థకు చేరుకున్నాయి.దీనిని అప్పట్లో బల్దియా ఈ క్వార్టర్స్ నిర్మించారు.అటు తరువాత మరిన్ని కొన్ని క్వార్టర్స్‌ను 1986 సంవత్సరంలో దివంగత తెలుగు దేశం అధినేత,మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ హాయంలో హుడా నిర్మించి ఇచ్చారు.దీంతో గత రెండు సంవత్సరాల క్రితం వర్షానికి తడిసి కొంత భాగం కూలిపోయింది.సర్కార్ కూడా పట్టించు కోవడం లేదు. ఫలితంగా తరుచుగా పాతగొడలు,పైకప్పులు సజ్జలు కూప్పలికూలిపోతున్నాయి. పైకప్పులు పెకమేడల్లా కూలుతున్నాయి.ఇక్కడ క్వార్టర్స్‌లో నివాసం ఉండే వారు ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. పాల కులు, అధికారుల దృష్టికి కూల్చి వేసి డబుల్ బెడ్ రూమ్‌లు కట్టించి ఇవ్వాలని పలు సార్లు వినతి పత్రాలు సమర్పించినా పట్టించుకోవ డంలేదన్నారు. ఈ క్వార్టర్స్‌లో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ జీవనం సాగిస్తున్నట్లు ఇటివల ఎన్నికైన బస్తీ కమిటి అధ్యక్షులు ఎం.పి సదానంద్,ప్రధాన కార్యదర్శి పెంజర్ల శ్యామ్‌కుమార్‌లు వాపో యారు. ఈ క్వార్టర్స్ ఎక్కువ కాలం నిలబడదని ఏక్షణం లోనైనా కూలిపోయయే ప్రమాదముందని ఇంజనీరింగ్ అధికారులు తేల్చారు.

హైదరాబాద్ వార్త

గంటల కొద్ది రోడ్లపైనే..

జలమయమైన రోడ్లు • ట్రాఫిక్ జామ్‌తో నరకయాతన

దంచికొట్టిన వాన

హైదరాబాద్, జులై 31 ప్రభాతవార్త : నగరంలో మళ్లీ వర్ష బీభత్సం.. సోమవారం మధ్యాహ్నం వరకు ఎండ..ఆ తర్వాత ఒక్కసారిగా వాతా వరణం మారిపోయింది. 4గంటల నుంచి నగరంలో వర్షం మొదలైంది. ఒక్కసారిగా భారీ వర్షం పడింది. దీంతో నగరంలోని పలుచోట్ల రోడ్లన్నీ జలమయమయ్యాయి.భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరింది. మ్యాన్‌హోల్ పొంగిపొర్లి మురుగు నీటితో కలిసి దుర్వాసన రావడంతో ప్రజలు నానా అవస్థలు పడ్డారు. రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొన్ని ప్రాంతాల్లో అయితే రోడ్లు చెరువుల్లా మారిపోయాయి.కూకట్‌పల్లి, అల్విన్‌కాలనీ, హైదర్‌నగర్, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి, బేగంపేట్, సికింద్రాబాద్, ప్యాట్నీ, పారడైజ్, చిలకలగూడ, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, కొండాపూర్, బోరబండ పరిధిలో వర్షం కురిసింది. నారాయణగూడ, హిమాయ్‌నగర్, అబిడ్స్, కోఠి, బేగంబజార్, సుల్తాన్‌బజార్, నాంపల్లి, బషీర్‌బాగ్, పంజాగుట్ట, ఖైరతాబాద్, అమీర్‌పేట, దోమలగూడ, ట్యాంక్‌బండ్, తార్నాక, బోడుప్పల్, నాచారం, హయత్‌నగర్, ఎల్బీనగర్, అమీర్‌పేట, చంద్రాయణగుట్ట, పాతబస్తీలోని తదితర ప్రాంతాల్లోత మోస్తరు వర్షం పడింది. కార్యాలయాల ఉంచి ఇంటికి వచ్చే సమయంలో వర్షం పడటంతో ఉద్యోగులు, విద్యార్థులు ఇబ్బందులు తప్పలేదు.

గంటల కొద్ది రోడ్లపైనే వాహనాలు.. వర్షానికి నగరవాసులు తీవ్ర ఇబ్బంది పడు తున్నారు. జేఎన్టీయూ నుంచి హైటెక్‌సిటీ మార్గంలో 5కి.మీ పరిధిలో భారీ గా ట్రాఫిక్‌జామ్ అయింది. ఒక్కో వెహికిల్ ఇంటికి చేరడానికి కనీసం గంట సమయం పట్టింది. ట్రాఫిక్ పోలీసులు ఉన్నా.. అనూహ్యంగా పెరిగిన వాహనాల రద్దీతో ఏం చేయలేకపోయారు.సాయం త్రం ఆఫీసుల నుంచి బయటకు వచ్చే సమయం కావటం తో ఆందోళన నెలకొంది. భారీ వర్షంతో ఒక్క సారిగా ఐటీతోపాటు ఇతర సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు రోడ్డెక్కితే.. ట్రాఫికన స్తంభిం చే పరిస్థితి ఏర్పడింది. వర్షం కారణంగా చాలా మంది ఆఫీసుల్లోనే ఉండిపో యారు. వర్షం తగ్గిన తర్వాత ఒక్క సారిగా ఆఫీసుల నుంచి కార్లు, బైక్‌లు బయటకు తీసి రోడ్డెక్కారు. దీంతో నగరంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాలు నెమ్మదిగా కదులుతుండటంతో నరకయా తన పడ్డారు. నగరంలో ప్రధాన రోడ్లు లింగంపల్లి నుంచి ఖైరతాబాద్, సికిం ద్రాబాద్ నుంచి హైటెక్ సిటీ వరకు, హబ్సిగూడ-నాచారం, ఉప్పల్-మేడిపల్లి.. వరంగల్ జాతీయ రహదారిలో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. కేపిహెచ్‌పి, జేఎన్టీయూ నుంచి హైటెక్‌సిటీ రోడ్డుపై 5కి.మీ మేర ఫుల్ ట్రాఫిక్ జామ్ అయ్యింది.

అక్రమానికో ప్యాకేజీ?

దుండిగల్ మున్సిపాలిటీలో

ఊపందుకున్న అక్రమ నిర్మాణాలు

అలంకారప్రాయంగా పట్టణ ప్రణాళిక విభాగం

కానరాని టాస్క్‌ఫోర్స్, విజిలెన్స్

రెచ్చిపోతున్న నిర్మాణదారులు

చేతివాటంతోనే చర్యలు లేవంటున్న స్థానికులు

గాగిల్లాపూర్ చౌరాస్తా సమీపంలో అనుమతుల్లేని నిర్మాణం, దుండిగల్‌లో నిర్మించిన షెడ్డు

దుండిగల్, జులై 31 ప్రభాతవార్త : పురపాలికలో అత్యంత కీలకమైన పట్టణప్రణాళిక విభాగం అలంకార ప్రాయంగా మారడం.. టాస్క్‌ఫోర్స్, విజిలెన్స్ విభా గాలు కాగితాలకే పరిమితమవడం.. క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాల్సిన అధికారులు.. పాలకులు సమన్వయంతో సహకరించడం.. అంతా కలసి అక్రమ నిర్మాణాదారులకు వరంగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ నిబంధ నలను ఉల్లంఘిస్తూ పదుల సంఖ్యలో నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. అక్రమాలపై ఫిర్యాదులు అందిన చర్యలు చేపట్టకపోవడం స్థానికంగా వినపడుతున్న విమర్శలకు బలం చేకూరుస్తున్నాయి. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో కొంతకాలంగా అక్రమ నిర్మాణాలు ఊపందుకున్నాయి. అనుమతులు లేకుండా కొందరూ అనుమతులను అతిక్రమించి మరి కొందరూ జోరుగా నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. అక్రమాలపై సంబంధిత అధికా రులకు పలుమార్లు ఫిర్యాదులు అందిన చెత్తడబ్బాలోకే వెళ్తున్నాయే తప్పా వాటిని పరిశీలించి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. అక్రమానికో ప్యాకేజీ చొప్పున ప్రభుత్వ ఆదాయాన్ని తమ ఖజానాలోకి మళ్ళించే ప్రక్రియలో పూర్తి నిమగ్నమైయ్యారు.

అక్రమానికో ప్యాకేజీ.. అబాసు పాలవుతున్న టిఎస్‌బిపాస్..

అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయడంతో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా పారదర్శకంగా నిర్మాణ అనుమతులు జారీ చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా టిఎస్‌బిపాస్‌ను ప్రవేశపెట్టింది. దీంతో అనేకచోట్ల టిఎస్‌బి పాస్ విజయవంతంగా అమలవుతున్న దుండిగల్ మున్సిపాలిటీ అధికారులు, పాలకుల అలసత్వంలో అబాసుపాలవుతోంది. ప్రభుత్వ నిబంధనలతో తమ కు పనిలేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇందుకు కారణం ప్యాకేజీలు తెలు స్తుంది. నిర్మాణం చేపట్టడానికి ముందుగా ఎంత విస్తీర్ణం, ఎన్ని అంతస్తులు వివరాలను తెలుసుకొని ఓ ప్యాకేజీని నిర్ణయిస్తారు. దాని ప్రకారం నిర్మా ణాదారుడు తప పనికాచ్చేడంతో నిర్మాణానికి ఎటువంటి అవరోధం లేకుండా వీరు సహకరిస్తున్నారు. అంటే అక్రమానికో ప్యాకేజీ నడుస్తున్నదని పలువురు బహాటంగానే పేర్కొంటున్నారు.

రెచ్చిపోతున్న నిర్మాణదారులు.. మున్సిపాలిటీ పరిధి లోని ఆయా వార్డుల్లో నిబంధనలను అతిక్రమించి నిర్మాణాలు కొనసాగుతున్నాయి. దీంతో అధికారులు చర్యలు ఉపక్రమించకపోవడంతో నిర్మాణాదారులు రెచ్చిపోతున్నారు. ప్రధానంగా గాగిల్లాపూర్ నుండి చర్చిగాగిల్లాపూర్ వరకు ప్రధాన రహదారికి ఇరువైపుల కొనసాగుతున్న నిర్మాణాలకు ఎటువంటి అనుమతులు లేవని తెలుస్తుంది. బహదూర్‌పల్లి సౌత్‌ఇండియన్ బ్యాంక్ సమీపంలో పలు నిర్మాణాలు అనుమతులు అతిక్రమించి నిర్మిస్తున్నారు. అదే విధంగా గండిమైస మ్మ చౌరాస్తా యునియన్‌బ్యాంక్ పక్కన, వెనుకాల కాలనీ, బిఆర్ఆర్ గల్లీలో, భౌరంపేట దుర్గావిహార్, ధీల్లిపబ్లిక్‌స్కూల్ సమీపంలో తదితర ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు నడుస్తున్నాయి. ఇక భారీ షెడ్ల విషయానికి వస్తే దుండిగల్ గ్రామంలో, దుండిగల్ నుండి భౌరంపేటకు ఎళ్ళే దారిలో, భౌరంపేట టీటైం వెనుకాల ఇటీవల కాలంలో పదులో సంఖ్యలో నిర్మించారు. ఒక్క నిర్మాణంపై చర్యలు చేపట్టకపోవడం మాస్తే ఏస్థాయిలో చేతులు మారాయో గమనించవచ్చు.

కానరాని టాస్క్‌ఫోర్స్, విజిలెన్స్.. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో కొంతకాలంగా అక్రమ నిర్మాణాలు వాయువేగంతో నడుస్తున్నాయి. పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్న డిస్ట్రిక్ టాస్క్‌ఫోర్స్, విజిలెన్స్ విభాగాలు మౌనంగా ఉండడం పలు అనుమానాలకు తావిస్తోంది. మున్సిపల్ టాస్క్‌ఫోర్స్ విభాగం ఉందో లేదో కూడ తెలియదు. నిర్మాణదారులు అన్ని విభాగాలను సమన్వయ పరుచుకుంటూ తమ పని కానిచ్చేస్తున్నారని వినికిడి. పట్టణ ప్రణాళిక విభాగం అలంకారప్రాయంగా మారిన టాస్క్‌ఫోర్స్, విజిలెన్స్ విభాగాలు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అక్రమ నిర్మాణాలను ఉపేక్షించం

దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరావు

అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ కమీషనర్‌ను వివరణ కోరగా ఈవిదంగా స్పందించారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపడితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమన్నారు. కొనసాగుతున్న నిర్మాణా లపై పూర్తిస్థాయి విచారణ జరిపి నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో మురుగు నీటిని తొలగించాలని డిఇని ఆదేశిస్తున్న కమిషనర్ శరత్‌చంద్ర

నార్సింగి, జూలై 31 ప్రభాతవార్త : ప్రజలందరూ పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. సోమవారం డిఇ యాదయ్య, మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రవి, శానిటేషన్ ఇంచార్జి నరేష్‌లతో కలిసి కార్పోరేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో తిరిగారు. రోడ్ల పక్కన కనిపించిన చెత్తను వెంటనే ఎత్తి వేయాలని, మురుగు నీరు నిలువ ఉండకుండా జేసీబీని తెప్పించి తొలగించాలని కమీషనర్ ఆదేశిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురిసిన తరువాత సీజనల్ వ్యాధులైన విష జ్వరాలు, కళ్ల కలక వంటి వ్యాధులు విజృంభించే ప్రమాదం ఉందని, ఈ సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇళ్లు, ఇంటి పరిసరాలలో నీరు, చెత్త నిలువ ఉండకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. ఎక్కడ నీరు, చెత్త నిలువ ఉంటుందో అక్కడే ఈగలు, దోమలు వృద్ధి చెంది అంటు వ్యాధులను వ్యాపింపచేస్తాయన్నారు. ఇళ్లలోని చెత్తను ఎత్తి రోడ్లపై వేయవద్దని, ఇళ్ల ముందుకు వచ్చే ఆటోల్లోనే వేయాలని సూచిం చారు. కార్పోరేషన్ శానిటేషన్ సిబ్బంది చెత్తపై ప్రజలలో మరింత అవగాహన పెంచాలని, ఎక్కడా కూడా చెత్త ఉండకుండా చూడాలని ఆదేశించారు. భూగర్భ డ్రైనేజి పనులు త్వరగా పూర్తి చేయాలని కమీషనర్ శరత్‌చంద్ర తెలిపారు.

కంటోన్మెంట్ డిపోలో నలుగురు పదవీ విరమణ

కంటోన్మెంట్,జూలై 31 ప్రభాతవార్త: కంటోన్మెంట్ డిపోలో డ్రైవర్లుగా పనిచేసిన కె.సుదర్శన్ గౌడ్, కార్తీక్ స్వామి, ఏ,రాజు,కండక్టర్ పి.ఆర్.సుకుందలు సోమవారం పదవీ విరమణ చేశారు. ఆర్టీసి సంస్థకు వారు చేసిన సేవలను డిపో మేనేజర్ కొనియాడారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేసిన వారి కుటుంబ సభ్యులకు సహపంక్తి బోజనాలు ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్లు శ్రీపతి కృష్ణ (ట్రాఫిక్) శ్రీనివాస్ రావ్(ఫైనాన్స్), సూపరింటెండెంట్ వెంకటరమణ, సేఫ్టీ వర్డన్ జి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సంగీతాభిమానులందరికీ ఆరాధ్యదైవం మమ్మద్ రఫీ

చిక్కడపల్లి, జూలై 31 ప్రభాతవార్త: భారతీయ చలనచిత్ర రంగంలో సంగీతాభిమానులందరికీ ఆరాధ్యదైవం, సుప్రసిద్ధ గాయకుడు మమ్మద్ రఫీ అని ప్రముఖ గాయకుడు, రాగమాధురి సంగీత అకాడమి అధినేత ఎ.వి.పుల్లారావు అన్నారు. సోమవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో రాగమాధురి 313వ సంగీత కార్యక్రమం 'చౌదవీ క ఛాంద్ హో' పేరుతో సుప్రసిద్ధ నేపధ్య గాయకుడు మమ్మద్ రఫీ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గాయనీ గాయకులు టి.అరుణ్ కిషోర్, ప్రదీప్ సాగర్, యశోద, కల్యాణీ దేశ్‌పాండే, ఎన్.శ్రీనివాసులు తదితరులు అద్భుతంగా గానం చేసి సంగీతాభిమానుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. మమ్మద్ రఫీకి ఎంతో పేరు ప్రఖ్యాతలను తీసుకువచ్చిన పాటలను గాయనీ గాయకులు గానం చేశారు.

వాగ్దానాల అమలులో ప్రభుత్వం ముందుంటుంది

ఆర్‌కె సొసైటీలో డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం ఇండోర్ స్టేడియంను ప్రారంభిస్తున్న ఎమ్మేల్యే మాధవరం కృష్ణారావు, కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్

యూసుఫ్‌గూడ, జూలై 31, ప్రభాతవార్త : ప్రజలకిచ్చిన వాగ్దానాలను పూర్తి స్థాయిలో పరిష్కరించే దిశగా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మేల్యే మాధ వరం కృష్ణారావు అన్నారు. సోమవారం దాదాపు 3కోట్ల 18లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులను స్థానిక కార్పోరేటర్ సబీహాగౌసుద్దీ న్‌తో కలిసి ఎమ్మేల్యే ప్రారం భించారు. ఆర్‌కె సొసైటీలో రూ.1కోటి 30లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం ఇండోర్ స్టేడియం చిల్డ్రన్స్ పార్కును, రూ.1కోటి, 88లక్షల వ్యయంతో హరినగర్, వివేకానంద నగర్, సబ్దార్‌నగర్, రాజీవ్‌గాంధీనగర్‌లో సిసిరోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆర్‌కె సొసైటీలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను అన్ని విధాల ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే ఆర్‌కె సొసైటీలో ఇండోర్ స్టేడియం నిర్మించడం జరిగిం దన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం మైనార్టీసెల అధ్యక్షులు ఎమ్‌డి గౌసు ద్దీన్ ఈఈ సత్యనారాయణ, డిఈ ఆనంద్ , ఏయిరంజిత్, డివిజన్ అధ్యక్షులు లిం గాల ఆయిలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి, నాగుల సత్యం, ఆర్‌కె సొసైటీ అధ్యక్షులు షేక్‌సుభాన్, ప్రధానకార్యదర్శి సి.నర్సింహులు, ఉపాధ్యక్షులు లియాకత్‌అలీ, కోశాధికారి అన్వర్ హుస్సేన్, జాయింట్ సెక్రటరీ షేక్ సలీమ్, జాహేద్ షరీఫ్, బ్రహ్మ,డివిజన్ యువజన అధ్యక్షులు దేవరింటి మస్తాన్‌రెడ్డి, పార్వతమ్మ, చాంద్ సాబ్, రోనంకి జగన్నాధం, జావేదుద్దీన్, యోగిరాజు స్వామి, జ్ఞానేశ్వర్, సంజీవరెడ్డి, రవిందర్‌రెడ్డి, నర్సింహా పాల్గొన్నారు.

పాతబస్తీలో పలు పోలీస్ ఇన్‌స్పెక్టర్లు బదిలీ

చార్మినార్, జూలై 31, ప్రభాతవార్త :హైదరాబాద్ పాతబస్తీలో దక్షిణ మండలం పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లకు చెందిన పోలీస్ ఇన్‌స్పెక్టర్లు బదిలీ అయ్యారు. పాతబస్తీలోని అత్యంత కీలకమైన చార్మినార్,కామాటిపుర, కాలాఫత్తర్ పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లుగా రెండు నెలలు పాటు విధులు నిర్వహించిన ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు బి.కోటయ్య, సి.యాదేందర్,నాను నాయక్ దరావత్‌లు సిటీ ఎస్‌బికి బదిలీ అయ్యారు.హుస్సేనీఆలం ఇన్‌స్పెక్టర్ నరేష్ కుమార్ ఎస్‌బికి బదిలీ కాగా ఆయన స్థానంలో ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో డిఐ పని చేస్తున్న సి.నాగేశ్వర్‌రెడ్డి హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ సిఐగా నియమితులయ్యారు.కామాటిపుర సిఐగా ఫలక్‌నుమా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిఐగా పని చేసిన వై.కమల్ కుమార్,అదే విధంగా కాలాఫత్తర్ పోలీస్ స్టేషన్ సిఐగా పి.దాలినాయుడులు బదిలీపై వచ్చారు.భవానీనగర్ పోలీస్ స్టేషన్ సిఐగా ఎం.రవీందర్ ఎస్‌బి నుంచి బదిలీపై రాగా ఇక్కడ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన అంజాద్ అలీ అహ్మద్‌ఎస్‌బికి బదిలీ అయారు.రెయిన్‌బజార్ పోలీ స్ స్టేషన్ సిఐగా విధులు నిర్వహించిన రంజిత్ కుమార్ గౌడ్ ఎస్‌బికి బదిలీ అవ్వగా అక్కడ డిఐగా పని చేస్తున్న ఎ.మధు సూధన్‌రెడ్డి ఇన్‌స్పెక్టర్‌గా నియమితు లయ్యారు. చార్మినార్ ట్రాఫిక్ సిఐ సైదీశ్వర్ హుమాయన్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో చార్మినార్ ట్రాఫిక్ సిఐగా షేక్ ఖాదర్ నియమిలయ్యారు.కాగా పాతబస్తీలో బదిలీపై వచ్చిన అందరు ఇన్‌స్పెక్టర్లు బాధ్యతలు స్వీకరించారు.

ఘాన్సీబజార్‌లో అధిక మాసం పూజలు

హోమంలో పాల్గొన్న భక్తులు

చార్మినార్,జూలై 31 ప్రభాతవార్త : ఘాన్సీబజార్ డివిజన్ పరిధి లోని పలు ప్రాంతాలలో గత కొద్ది రోజుల నుంచి అధిక మాసం సందర్భంగా అఖండ్ తాల్ సప్తాహ కార్యక్రమాలతో పాటు శ్రీ శివ పురాణాలు జరుగుతున్నాయి. శ్రీ మురళీధర్ మందిరం,వైదిక వచనాలయం,కోకరివాడి, చేలాపురతో పాటు వివిధ బస్తీలలో మార్వాడీలు,అగర్వాల్‌లు,బ్రాహ్మణులు,సోనీలు కలిసి అధిక మాసాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు,హోమాలు నిర్వహిస్తు న్నారు. భక్తి కార్యక్రమాలు,భజనలు జరుగుతున్నాయి.ప్రతీ రోజు భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేస్తున్నారు.కోకరివాడిలో జరిగిన హో మంలో టిప్పు సోనీ కుటుంబ సభ్యులు, పలువురు పాల్గొన్నారు.

బాల్యం నుంచే చిత్రకళపై ఆసక్తిని పెంపొందించాలి

హైదరాబాద్, జూలై 31,ప్రభాతవార్త: చిన్నారులకు బాల్యం నుంచే చిత్రకళపై ఆసక్తి పెంపొందించాలని అవసరం ఉందని ఎస్ఐపి అకాడమీ ఎండీ దినేశ్ విక్టర్ అన్నారు. ఈమేరకుగ్లోబల్ ఆర్ట్ ఆధ్వర్యం లో శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో నిర్వహించిన కలర్‌ఫాంప్ 2023 పెయింట్ పోటీలకు ఆయన ముఖ్యఅతిధిగా హా జరై ప్రారంభించారు. దీనికి పెయింటింగ్ పోటీలకు జంటనగరాల్లోని గ్లోబల్ ఆర్ట్ ట్రైనింగ్ సెంటర్లకు చెందిన 5 నుంచి 15ఏళ్ల విద్యార్థులు 450మంది పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. గెలుపొందిన వారు నవంబర్‌లో చెన్నైలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొం టారని తెలిపారు. కార్యక్రమంలో నమత్రా ముఖర్జి, శ్రీనివాస్, గ్లోబల్ ఆర్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

బీసీలకు రుణ సహాయం అందజేయాలి: ఆలకుంట హరి

సికింద్రాబాద్, జూలై 31 ప్రభాతవార్త : సికింద్రాబాద్ నియోజవర్గం తార్నాక డివిజన్‌కు చెందిన బీసీలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ. 1లక్ష రూపాయల రుణ సదుపాయం అందించాలని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌ను బీఆర్ఎస్ యువజన విభాగం నగర అధ్యక్షుడు ఆలకుంట హరి కోరారు. సీతాఫల్‌మండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలకుంట హరి మాట్లాడుతూ తార్నాక డివిజన్‌లో చాలామంది బీసీలు పేదరికంలో ఉన్నారని తెలిపారు. డివిజన్ నుంచి దరఖాస్తు చేసుకున్నవారందరికి రుణ సహాయం అందజేయాలని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌ను కోరినట్లు తెలిపారు.

గాంధీనగర్ సీఐని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

సికింద్రాబాద్, జూలై 31 ప్రభాతవార్తః గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న ఓ. రవికుమార్ నాయక్‌ను బీఆర్ఎస్ బన్సీలాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు ఎల్. వెంకటేష్ రాజు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. శాలువాకప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు వెంకటేష్, లంకరాజు, సురేష్, మహేందర్‌గౌడ్, ముక్కశ్రీను, కుమార్ యాదవ్, శివకుమార్, సురేష్‌కల్యాణ్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులను కాపాడండి

ఎన్ఎంసి బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్

ప్రజా వాణిలో ఫిర్యాదు చేస్తున్న ఆకుల సతీష్ తదితరులు

నిజాంపేట, జూలై 31 ప్రభాతవార్త : చెరువులను ఆక్రమించి నిర్మాణాలు జరుపుతున్న రియల్‌సంస్థలపై తగిన చర్యలు తీసుకొని చెరువులను కాపాడాలని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ భాజపా అధ్యక్షులు ఆకుల సతీష్ ప్రజావాణిలో అధికారులను ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట ఆచార్యకుంట ఎఫ్‌టిఎల్ ఫార్చ్యూన్ సంస్థ, బాచుపల్లి పెద్ద చెరువు తూము నాలాను ఆక్రమించి ఆకృతి కన్‌స్ట్రక్షన్స్ సంస్థ, కౌసల్యకాలనీలో ప్రభుత్వస్థలం ఆక్రమించి మా విల్లాస్ సంస్థలు నిర్మాణాలు కొనసాగిస్తున్నాయన్నారు. ఈవిషయమై అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసిన చర్యలు తీసుకోకపోవడంతో ప్రజావాణిలో ఫిర్యాదు చేశామన్నారు. ఆకృతి కన్‌స్ట్రక్షన్స్ నిర్మాణానికి అనుకూలంగా పెద్ద చెరువు తూము, నాలాని మార్చడంతో పాటు సర్వేనంబర్ 454లోని 300గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అడ్డదారిలో హెచ్ఎండిఎ అనుమతులు పొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి కృష్ణ, కార్యదర్శి శేషారావు, అధికార ప్రతినిధి కౌశిక్‌నాయుడు, ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి కూకట్‌పల్లి బిజెపి మహిళ నాయకురాలు చేరిక

నూతనంగా కాంగ్రెస్‌లో చేరిన వారికి పార్టీ కండువాకప్పి ఆహ్వానిస్తున్న రేవంత్‌రెడ్డి

కెపిహెచ్‌బి కాలనీ, జులై 31, ప్రభాతవార్త : టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు, మల్కాజగిరి పార్లమెంట్ సభ్యులు రేవంత్‌రెడ్డి సమక్షంలో టిపిసిసి అధికార ప్రతినిధి, పిసిసి సభ్యులు డా.సత్యంశ్రీరంగం ఆధ్వర్యంలో సోమవారం కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పుణ్యవతి తాళ్లూరి, నాదెండ్ల వీరయ్యలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సత్యంశ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ వైపు మాస్తున్నారని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని అన్నారు.

కంటోన్మెంట్ ప్రజలకు అందుబాటులో ఉచిత ఆన్‌లైన్ సేవలు : శ్రీగణేష్

కంటోన్మెంట్‌లో ఉచిత ఆన్‌లైన్ సేవలను కేంద్రాలను ప్రారంభించిన బిఆర్ఎస్ నేత శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్,జూలై 31 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించడంతో పాటు ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని శ్రీగణేష్ పౌండేషన్ చైర్మన్ ఎన్. శ్రీగణేష్ తెలిపారు. సోమవారం కంటోన్మెంట్‌లోని 1,2,3,4,5 వార్డులలోని వివిధ ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఆన్‌లైన్ సేవలు మీ ఇంటి వద్దకే ఉచితంగా అందించే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ ఆన్‌లైన్ ద్వారా కొత్త రేషన్ కార్డులు, ఓటర్ కార్డు, ఆధార్ కార్డు, వృద్ధాప్య, వితంతు, డిజబుల్ పెన్షన్‌లు,కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ తప్పు ఒప్పుల సవరణలు వంటి సౌకర్యాల కోసం ఉచితంగా ఆన్‌లైన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కంటోన్మెంట్ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ఎస్.జి.ఎఫ్. ప్రతినిధులు పాల్గొన్నారు.

మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి : పద్మారావు గౌడ్

ఈస్ట్ మారేడ్‌పల్లి రేణుక ఎల్లమ్మ దేవాలయం పలహారపు బండి ఊరేగింపులో డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు

అడ్డగుట్ట,జూలై 31 ప్రభాతవార్త: తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలకు బోనాలు, ప్రతీకగా నిలుస్తాయని, అమ్మవారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావు గౌడ్, మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డిలు తెలిపారు. ఈనస్ట్ మారేడ్‌పల్లి వడ్డెర బస్తీలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రేణుక ఎల్లమ్మ పొందర్లు దండుగుల వెంకటస్వామి, డి.మోహన్‌ల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నిర్వహించిన పలహారపు బండి ఊరేగింపు వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్, సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ, నగర గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, కాంగ్రెస్ నేత దండుగుల యాదగిరి, బిఆర్ఎస్ నేతలు ముప్పిడి మధుకర్, ప్రవీణ్ యాదవ్ పాల్గొన్నారు.

పల్లవు ప్రాంతాల్లో నీరు నిల్వకుండా పటిష్ట చర్యలు

ద్వారకదాస్ పార్కు ఓపెన్ జిమ్‌లో ఆటపరికరాలు కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం

ఎమ్మెల్యే మాధవరం

బేగంపేట జులై 31,ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజ కవర్గం పరిధిలోని బేగంపేట డివిజన్‌లో లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ కుండా పటిష్ట చర్యలు చేపట్టడంలో తనకు సహకరించిన ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి కేటీఆర్‌లకు ఎమ్మెల్యే మాధవరం కృతజ్ఞతలు తెలియజేసారు. సోమవారం బేగంపేటలో రూ 47లక్షల తో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ టి.మహేశ్వరి శ్రీహరితో కలిసి శంఖుస్థాపన చేసారు.గతంలో బేగంపేట లోని వివిధ ప్రాంతాల్లో చిన్న పాటి వర్షాలు వచ్చినా లోతట్టు ప్రాంతాల్లో మోకాటి లోతు నీరు నిల్చి ఉండేదని,దీంతో ప్రజలు ఇబ్బందులు పడేవారన్నారు. ఈ విషయాన్ని స్థానిక కార్పొరేటర్ టి.మహేశ్వరి తన దృష్టికి తీసుకు రావడంతో ప్రాధాన్యతా క్రమంలో లోతట్టు ప్రాంతాల్లో నిలవకుండా కొన్ని ప్రాంతాల్లో కొత్తగా లైన్లు వేసి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. సీఎం కెసిఆర్, మంత్రి కే టీ ఆర్ లు నాలాల అభివృద్ధి కి తీసుకున్న పటిష్ట మైన చర్యల వల్ల నీరు నిలిచి ఉండే సమస్యను కొంత వరకు తగ్గించ గలిగామన్నారు.పూర్తి మేర తగ్గించడానికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి,డివిజన్ అధ్యక్షులు సురేష్ యాదవ్,బీఆర్ఎస్ నాయకులు టి.శ్రీహరి,జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

మంచి గుర్తింపు ఉన్న సొసైటీ తెలంగాణ న్యాయవాదుల పరస్పర సహాయక సహకార సంఘం

తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి

నూతన డైరెక్టర్లను అభినందిస్తున్న తెలంగాణ న్యాయవాదులు

ధర్నాచౌక్, జూలై 31, ప్రభాతవార్త: దేశంలోనే మంచి గుర్తింపు ఉన్న సొసైటీ తెలంగాణ న్యాయవాదుల పరస్పర సహాయక సహకార సంఘమని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ అడ్వకేట్స్ మ్యూచ్యువల్ ఎయిడ్ కో ఆపరేటివ్ సొసైటీ కి నూతనంగా ఎన్నికయిన డైరెక్టర్లను తెలంగాణ అడ్వకేట్ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక నిధులు, ఆరోగ్యకరమైన నిర్వహణ, నియంత్రణతో దేశంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న సొసైటీకి డైరెక్టర్లుగా రంగారెడ్డి జిల్లా కోర్టు నుండి పి.శ్రీనాథ్, సికింద్రాబాద్ కోర్టుల నుండి కృష్ణ, నాంపల్లి క్రిమినల్ కోర్టుల నుండి మహేశ్వర్, సివిల్ కోర్టుల నుండి శ్రీధర్ ఎన్నికవటం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ న్యాయవాదులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

మణిపూర్ హింసకాండకు ప్రధాని, సిఎం రాజీనామా చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న వాయిస్ ఆఫ్ క్రిస్టియన్ యూనిటీ ప్రతినిధులు

సైఫాబాద్ జూలై 31,ప్రభాతవార్త : మణిపూర్‌లో జరుగుతున్న హింస కాండకు ప్రధాని నరేంద్ర మోడీ,ఆ రాష్ట్ర ముఖ్య మంత్రి బాధ్యత వహిస్తూ వారి పదువులకు రాజీనామా చేయాలని వాయిస్ ఆఫ్ క్రిస్టియన్ యూనిటీ డిమాండ్ చేసింది. సోమవారం హైదర్‌గూడా ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూనిటీ ప్రతినిధులు డాక్టర్ సాధు సత్యనాథ్, డాక్టర్ సుక్క డానియల్, ఆడం రాజ్, డాక్టర్ రాధామాథ్స్‌లు మాట్లాడుతూ.. 84 రోజులుగా మాణిపూర్ రాష్ట్రంలో దారుణమైన హింసకాండ జరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించపోవడం విచారకరమన్నారు. ముఖ్యంగా మహిళలను నగ్నంగా ఊరేగించిన దృశ్యాలు ప్రపంచం మొత్తం మన దేశాన్ని అసహ్యించుకుంటున్నాయని మండిపడ్డారు. పిల్లలతోపాటు మానప్రాణాలను కాపాడుకోవడం కోసం అడవుల్లోకి పారిపోతున్నవారిని వెంటాడి అత్యాచారం చేసి నగ్నంగా ఊరేగిస్తుంటే వందల సంఖ్యలో ఆ ఊరేగింపులో పాల్గొనడం సిగ్గుచేటు అన్నారు.ఈ సమావేశంలో యూనిటీ ప్రతినిధులు సుధీర్, ప్రదీప్, రవి, జెరుసలం మత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో యువకుడి మృతి

నిజాంపేట, జూలై 31 ప్రభాతవార్త : ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఓ యువకుడు మృతిచెందిన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఉత్తరఖాండ్, ఉద్దమ్‌సింగ్‌నగర్ ప్రాంతానికి చెందిన మెహ్‌జాన్ కుమారుడు ఫారుక్(23) జీవనోపాధి కోసం నగరానికి వలస వచ్చి హఫీజ్‌పేటలోని తన బంధువుల వద్ద నివాసం ఉంటూ ఎగ్జిబిషన్స్‌లో బట్టలషాపు నిర్వహించుకుంటూ ఉపాధి పొందుతున్నాడు. గత వారం రోజులుగా ఫారుక్ బాచుపల్లి కౌసల్యకాలనీలోని గణేష్‌మండపంలో బట్టలషాపు పెట్టి విక్రయిస్తున్నాడు. అదివారం రాత్రి 8:30గంల సమయంలో భోజనం చేసిన ఫారుక్ వ్యర్థాలను బయట వేసేందుకు వెళ్ళి అక్కడి ఇనుప గేటును పట్టుకోవడంతో విద్యుత్‌షాక్‌కు గురై కేకలు వేసాడు. గమనించిన స్థానికులు అతన్ని సమీపంలో వైద్యశాలకు తరలించగా పరీక్షించిన డ్యూటీ డాక్టర్ అప్పటికే ఫారుక్ మృతిచెందినట్లు నిర్దారించారు. మృతుడి కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

చార్మినార్ ఇన్‌స్పెక్టర్‌గా కె.చంద్రశేఖర్

చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్‌ను కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేస్తున్న చార్మినార్ నూతన పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కె.చంద్రశేఖర్

చార్మినార్,జూలై 31 ప్రభాతవార్త : చార్మినార్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా కె.చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సిఐగా పని చేసిన బి.కోటయ్య సిటీ ఎస్‌బికి బదిలీ అయ్యారు.కోటయ్య స్థానంలో ఎస్‌బి నుంచి కె.చంద్ర శేఖర్ చార్మినార్ సిఐగా బదిలీపై వచ్చారు. చార్మినార్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కె.చంద్రశేఖర్ చార్మినార్ ఏసిపి రుద్రభాస్కర్‌ను కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేశారు.కాగా చార్మినార్ ఇన్‌స్పెక్టర్‌గా నియమితులైన చంద్రశేఖర్‌ను పలువురు పోలీస్ సిబ్బంది కలిసి అభినందించారు. ఈ సందర్భంగా చార్మినార్ పోలీస్ స్టేషన్ నూతన సిఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ అందరి సహకారంతో పాతబస్తీలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం తన శాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు.

బాగ్‌అంబర్‌పేట్‌లో డ్రైనేజీ పైప్‌లైన్లు పునరుద్దరించండి

వాటర్ వర్క్స్ డిజిఎంకు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్ వినతి

హైదరాబాద్, జూలై 31,ప్రభాతవార్త: బాగ్‌అంబర్‌పేట్ డివిజన్‌లోని కుమ్మరిబస్తీ మైసమ్మ టెంపుల్‌లైన్‌లో పలుబస్తీల్లో కలుషిత నీరుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే డ్రైనేజీ పైప్‌లైన్‌లను పునరుద్దరించాలని గ్రేటర్ హైదరాబాద్ మహిళా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు, డివిజన్ కంటెస్ట్ కార్పొరేటర్ శంభుల ఉషశ్రీ, శ్రీకాంత్‌గౌడ్ వాటర్ వర్క్స్ డిజిఎం విష్ణువర్ధన్‌ను కోరారు. ఈమేరకు సోమవారం ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైనేజీ పైప్‌లైన్ సైజు చిన్నగా ఉండటం వల్ల డ్రైనేజీ సమస్యలు తలెత్తి మురికి నీళ్లు మంచి నీళ్లలో కలవడంతో నీరు కలుషితమైతుందన్నారు. దీంతో ప్రజలు అనారోగ్య భారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారన్నారు. కావున వెంటనే డ్రైనేజీ వ్యవస్థను పునరుద్దరించాల కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన డిజిఎం త్వరలో నూతన పైప్‌లైన్‌ను ఏర్పాటు చేసేదిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పేరొక్కన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, బస్తీపెద్దలు ఓంకార్, అంజన్ దాస్, గడ్డం అనిల్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

డిజిఎం విష్ణువర్ధన్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్

భారీవర్షాలకు నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలి

బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ

సమావేశంలో మాట్లాడుతున్న ఎర్ర సత్యనారాయణ, నీల వెంకటేష్ తదితరులు

హైదరాబాద్, జూలై 31,ప్రభాతవార్త: రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని చనిపోయిన వారి కుటుంబాలకు 25లక్షలు, వరద బాధితులకు 20వేలు, పంటనష్టపోయిన వారికి ఎకరాలు 20వేలు ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం విద్యానగర్‌లోని బిసిభవన్‌లో ఆయన మాట్లాడుతూ వాతావరణశాఖ సకాలంలో హెచ్చరికలు జారీ చేసినా ,విపత్తుల నిర్వహాణశాఖ అందుబాటులో ఉన్న ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి సకాలంలో ఆదేశాలు లేక గత కొన్నిసంవత్సరాలుగా జరగుతున్నట్లుగానే ఈసారి కూడా విపత్తులు సంభవించాయన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్న 900 కోట్లు విపత్తు నిధులను వాడుకుని తక్షణ సహాయం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గతంలో ఇటువంటి పరిస్థితులు వస్తే ముందు చర్యగా డిజాస్టర్ మేంటేజ్ ప్లాన్ విధిగా తయారయ్యేదని దీనికి అందు బాటులో ఉండే విధంగా కేంద్ర, రాష్ట్ర బలగాలు, అధికార యంత్రాంతం సమయాత్తమై ఉండేదన్నారు. గతంలో ముఖ్యమంత్రి నుంచి ప్రధానమంత్రి వరకు ఇటువంటి పరిస్థితుల్లో బాధితుల వద్దకు వెళ్ళి వారికి అవసమైన నిధులు, భరోసా ఇచ్చే పరిస్థితి ఉండేదన్నారు. కానీ కెసిఆర్ హయాంలో అత్యధిక వర్షాపాతం నమోదై, లక్షలాది ఎకరాలు పంటనష్టం జరిగినా .. పదులసంఖ్యలో మృతి చెందినా ఎందరో సర్వం కోల్పో యి నా పలకరించకపోవడం బాధాకరమన్నారు. ఈసమావేశంలో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, పి.సుధాకర్ ముదిరాజ్, రాజేందర్, గుజ్జ కృష్ణ, వేముల రామకృష్ణ, శివ, బలరాం, నిఖిల్ పటేల్, వంశీ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించండి

అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

అల్వాల్, జూలై 31 ప్రభాతవార్త: సమస్యలు పరిష్కారానికి సహకరించాలని జలమండలి జిఎం సునీల్‌కు అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి వినతి పత్రం అందించారు. మంచినీటి పైపు లైన్లు, డ్రైనేజి నిర్మాణాలుతో పాటుగా బకట్ క్లీనింగ్ చేపట్టాలని కోరారు. ఆదర్శ్‌నగర్, తిరుమల ఎన్‌క్లేవ్, శ్రీ బేకరి, మహాభోది ప్రాంతాలులో ఇబ్బంది కరమైన పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. సమస్యలు అన్నింటికి పరిష్కారం చూపుతామని జిఎం హామీ ఇచ్చారని కార్పొరేటర్ పేర్కొన్నారు.

దత్తత పేరుతో చెరువును కనుమరుగు చేసే కుట్ర

గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్‌రెడ్డి

ఈద్గోనికుంట చెరువును పరిశీలిస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, రెవెన్యూ అధికారులు

గచ్చిబౌలి, జూలై 31 ప్రభాతవార్త : శేరిలింగంపల్లి మం డల పరిధిలోని గోపన్‌పల్లి ఈద్గోనికుంట కబ్జా వెలుగులోకి రావ డంతో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్‌రెడ్డి సోమవా రం శేరిలింగంపల్లి రెవెన్యూ ఇన్స్ పెక్టర్ శ్రీకాంత్‌తో కలిసి చెరువు ను పరిశీలించారు. మట్టి, బండరాళ్లను భారీ ఎత్తున డంపింగ్ చేసిన కబ్జాదారులు చెరువును మొత్తం పూడ్చివేసిన విషయాన్ని గమనించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగా ధర్‌రెడ్డి మాట్లా డుతూ చెరువుల రక్షణలో శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు పూర్తిగా విఫలమ య్యారని అన్నారు. గౌలిదొడ్డి ఈద్గోనికుంటను సుంద రీకరణ పేరుతో జయభేరి సంస్థ దత్తతకు తీసుకొని చెరువును నామరూపాలు లేకుండా కభళించేం దుకు పథకం వేసిందని, అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడి అండదండలతో చెరువు ఆక్రమణకు ప్రయ త్నాలు జరిగినట్లు తన దృష్టికి వచ్చిందని అన్నారు.

చెరువులో గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం

పేట్‌బషీరాబాద్, జూలై 31 ప్రభాతవార్త : చెరువులో ఓ గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యమైన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జీడిమెట్ల ఫాక్స్‌సాగర్ చెరువులో మృతదేహం తేలి యాడుతున్న సమాచారం అందుకున్న పోలీ సులు ఘట నాస్థలికి చేరుకొని మృతదేహాన్ని వెలికితీ శారు. మృతురాలు 45నుండి50 సంవత్సరాల వయసు ఉంటుందని, పసుపు రంగు చీర, నీలి రంగు జాకెట్ ధరించి ఉందని మృతురాలికి సంబం ధించి ఏలాంటి ఆధారాలు లభించలేదన్నారు. మృతదేహాన్ని గాంధీ వైద్యశాలకు తరలించారు. ఆచూకీ తెలిసిన వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.

ఘనంగా రీజెన్సీ కాలేజ్ వీడుకోలు వేడుక

హైదరాబాద్,జూలై 31,ప్రభాతవార్త: మతిపోగొట్టే అందాలు.. మంత్రముగ్దులను చేసే నృత్యాలతో విద్యార్థులు దుమ్మురేపారు. ఒకవైపు క్లాస్ మాస్ నృత్యాలు,మరోవైపు అందమైన హంసనడకలతో అదరహో అనిపించారు. ఈమేరకు సోమవారం రీజెన్సీ హోటల్‌మేనేజ్‌మెంట్ కాలేజీ వీడుకోలు వేడుక పైగా ప్యాలెస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు విద్యార్థులు తమ అనుభవాల ను పంచుకున్నారు. చేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో బోనాల ఉత్సవాలు విజయవంతం : మంత్రి తలసాని

అంబేద్కర్ సచివాలయంలో మంత్రి తలసానిని కలిసిన దేవాదాయ శాఖ అధికారులు

బేగంపేట జులై 31,ప్రభాతవార్త : అందరి సహకారంతో,కృషితో ఆషాడ బోనాల ఉత్స వాలు ఘనంగా జరిగాయని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.బోనాల ఉత్స వాలు ముగిసిన సందర్భంగా సోమవారం దేవాదాయ శాఖ అధికారులు డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాల యంలోని తన ఛాంబర్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిశారు.వివిధ ఆలయాల వద్ద పటిష్టమైన ఏర్పాట్లను చేసిన కారణంగా లక్షల సంఖ్యలో వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా సంతోషంగా దర్శనం చేసుకున్నారని అన్నారు. మంత్రిని కల్సిన వారిలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమీషనర్ రామకృష్ణ,అసిస్టెంట్ కమీషనర్ బాలజీ,కృష్ణ తదితరులు ఉన్నారు.

మల్లాపూర్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డి

సీసీరోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి,చేవూరి అరుణ సుదర్శన్

నాచారం, జులై 31 ప్రభాత వార్త: మల్లాపూర్ డివిజన్ అభి వృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుం టున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డి పేర్కొన్నారు. సుమారు రూ 13లక్షల వ్య యంతో మల్లాపూర్ ఎన్ఎఫ్‌సీ కాలనీలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డును స్థానిక కార్పొరేట ర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. గతంలో ఈ ప్రాంతానికి వచ్చిన ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డికి,కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డికి ఎన్ఎఫ్‌సీ కాలనీలో రోడ్డు సమస్యను ఎదుర్కోంటున్నామని ఎన్ఎఫ్‌సీ కాలనీ అధ్యక్షురాలు చేవూరి అరుణసుదర్శన్, ప్రధాన కార్యదర్శి సాంబశివరావు, సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పిఎన్ స్వామి వారి దృష్టికి తీసుకొచ్చి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ.శ్రవంతి, జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, కాటపల్లి రవీందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పల్లాకిరణ్‌కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తండా వాసుదేవ్ గౌడ్, వై.మల్లేష్, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు మల్లయ్య, సాంబశివరావు, స్వామి పాల్గొన్నారు.

నందకిషోర్ వ్యాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరిన లోథ్ యువకులు

గోషామహల్, జూలై

బీమా రూ.5లక్షలు పెంపుతో భవన నిర్మాణ కార్మికుల జీవితాల్లో వెలుగులు

బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మోతె శోభన్ రెడ్డి

తార్నాక, జులై 31 ప్రభాతవార్త: భవన నిర్మాణ కార్మికులకు రూ.2లక్షలు ఉన్న బీమాను రూ.5లక్షలను ప్రభుత్వం పెంపుతో భవన నిర్మాణ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు తార్నాకలోని యూనియన్ కార్యాలయం ఎదుట టీటీయూసీ ఆధ్వర్యంలో ప్రభుత్వం భీమా పెంపుపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్ చిత్రపటానికి శోభన్ రెడ్డి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా శోభన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ సీఎం ప్రవేశపెట్టని ఎన్నో వినూత్న మైన పథకాలను ప్రద ప్రజల కోసం తీసుకొచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. దళిత బంధు, బీసీ బందు వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎందే అని కొనియాడారు. భవన నిర్మాణ కార్మికుల కోసం తీసుకున్న గొప్ప నిర్ణయానికి కార్మికుల తరుపు నుంచి సీఎంకు,మంత్రి హరీష్ రావుకు కృతజ్ఞతలన్నారు.ఈ కార్యక్రమంలో టీటీయూసీ ప్రధాన కార్యదర్శి సంటి కుమార్, కార్యదర్శి నానూ నాయక్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీనగర్‌లో కార్పొరేటర్ పర్యటన

పలు సమస్యలపై స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

కెపిహెచ్‌బి కాలనీ, జులై 31, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో గల ఛత్రపతి శివాజీ నగర్‌లో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న భూగర్భ డ్రైనేజి లైన్, త్వరలో నిర్మాణ పనులు ప్రారంభించబోతున్న సీసీ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ నగర్ కాలనీలో ఇంతకముందు చిన్న డ్రైనేజీ లైన్ ఉండేదని, జనాభా పెరిగి కుటుంబాలు పెరగడంతో అది సరిపోక పొంగుతూ ఉండేదని, ఇప్పుడు పెద్ద డ్రైనేజీ లైన్‌ను నిర్మించి సమస్యను పరిష్కరించామని అన్నారు. అలాగే సీసీ రోడ్డు కూడా శాంక్షన్ అయ్యిందని, అతి త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. సమ్మారెడ్డి, అంజయ్యయాదవ్, రమేష్, కోటేశ్వరరావు, పోశెట్టిగౌడ్, సాయిగౌడ్, సాంబయ్య, సత్యనారాయణ, జంగయ్య, శివ పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో సీనియర్ కాంగ్రెస్‌లను గుర్తించాలి : దేవుడు

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేత దేవుడు

కంటోన్మెంట్,జూలై 31 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలో 45 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పాటుపడుతున్న సీనియర్ కాంగ్రెస్ నేతలను అధిష్టానం గుర్తించాలని, ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సీనియర్లకు సమాచారం ఇవ్వకుండా కంటోన్మెంట్ లో పర్యటించడం బాధకరమని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డి.బి.దేవేందర్ (దేవుడు) తెలిపారు. సోవారం 4వ వార్డు పికెట్ లక్ష్మి నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గానికి పొంగులేటి వస్తున్నాడని సమాచారం తమకు తెలియపరిస్తే పొంగులేటికి ఘన స్వాగతం పలికేవారమన్నారు. స్థానికులకు టికెట్ ఇస్తే అన్నివర్గాల ప్రజలు తమకు మద్దతు తెలుపుతారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డి.బాబురావ్, ప్రకాశ్, హిమామ్,హరి, జోషెఫ్ పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి గురుకులం సీటు కేటాయించాలి

బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ

దరఖాస్తు చేసుకున్న విద్యార్థులతో కలిసి మాట్లాడుతున్న వేముల రామకృష్ణ

రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలల్లో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి గురుకుల సీట్లు ఇవ్వాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు.ఈమేరకు సోమవారం విద్యానగర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయించడంతో నిరుపేద విద్యార్థులు సీట్లు సాధించలేకపోతున్నారన్నారు. కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులే మెరిట్‌తో గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించడంతో గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు చదువుకు దూరమవుతున్నారన్నారు.హయ్యర్ ఎడ్యూకేషన్ ఇంజనీరింగ్, మెడిసిన్ వంటి ప్రొఫెషనల్ కోర్సులో మెరిట్ ఉంటుందని కానీ ఐదో తరగతి చదివే విద్యార్థులు మెరిట్ ఏంటని ప్రశ్నించారు. 14శాతం ఉన్న మైనార్టీలకు 206 గురుకులాలు కేటాయించినప్పుడు 56శాతం ఉన్న బిసిలకు 296 గురుకులాలు సరిపోతాయా అని ప్రశ్నించారు. కావున ప్రభుత్వం వెంటన స్పందించి మొత్తం 1000 గురుకులాలను బిసిలకు కేటాయించాలని అలాగే బిసి గురుకులాలకు ఐఏఎస్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం నాయకులు బలరాం, వంశీ, ప్రణయ్, ఆర్జిత్, వేణు పాల్గొన్నారు.

అమ్మ వారి కరుణా కటాక్షం ఆటో వర్కర్స్‌యూనియన్ పైన ఉండాలి

బేగంపేట జులై 31,ప్రభాతవార్త : కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని అన్నానగర్ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో కంటోన్మెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు శ్రీగణేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ వారి కరుణా కటాక్షాలు ఆటో వర్కర్స్ యూనియన్ పైన ఉండాలని ఆయన కోరుకున్నారు.వారికి అన్ని వేళలా తాను అండగా ఉంటానని,ఎలాంటి సమస్యలు ఉన్నా తనను కలవాలని తాను అండగా ఉంటానంటూ శ్రీగణేష్ భరోసా ఇచ్చారు. రాజయ్యగౌడ్,వినయ్, నర్సింహ, పాండు,వెంకటేష్ ఉన్నారు.

బాధిత కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలి : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

కొంపల్లి, జులై 31 ప్రభాతవార్త : కొంపల్లి మున్సిపాలిటీ పరిధి ఉమామహేశ్వరకాలనీలో వరదల వలన నష్టపోయిన బాధిత కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే, భాజపా రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమా మహేశ్వరకాలనీవాసుల పరిస్థితి దయానీయంగా మారిందని వెంటనే వారికి నష్టపరిహారం చెల్లించడంతో పాటు అపర్ణ ఫామ్‌గ్రో, దూలపల్లిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో కొంపల్లి అధ్యక్షులు జనార్థన్‌రెడ్డి, కౌన్సిలర్ రాజిరెడ్డి, నాయకులు జీవన్‌రెడ్డి, శివాజీరాజా, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జిహెచ్ఎంసి కమిషనర్‌ను కలిసిన కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్‌గౌడ్

జీడిమెట్ల, జులై 31 ప్రభాతవార్త : జిహెచ్ఎంసి కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన రోనాల్డ్‌రాస్‌ను సోమవారం కెకెఎం ట్రస్ట్ చైర్మన్, భాజపా నాయకులు శ్రీనివాస్‌గౌడ్ ఆయన కార్యాలయంలో మార్యదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సన్మానం

తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నిర్మాత దిల్‌రాజ్‌ను సన్మానిస్తున్న బిజేపి సీనియర్ నాయకులు పులిరామ్, బడుగు సతీష్

యూసుఫ్‌గూడ, జూలై 31, ప్రభాతవార్త : తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా ప్రముఖ సినీ నిర్మాత దిల్‌రాజ్ అత్యధిక విజయం సాధించారని ఆయనను సోమవారం వారి కార్యాలయంలో జూబ్లిహిల్స్ నియోజకవర్గం బిజేపి సీనియర్ నాయకులు పులిరామ్, జ్ఞానేశ్వర్ బడుగు సతీష్‌లు కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా శాలువతో సత్కరించారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన నగర మాజీ మేయర్

బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మేయర్ బండ కార్తికచంద్రారెడ్డి

మెట్టుగూడ, జులై 31 ప్రభాతవార్త: మెట్టు గూడ డివిజన్ పరిధిలోని చింతబావిలో రజక సంఘం ఆధ్వర్యంలో ఈదమ్మ దేవాలయం వద్ద ఘనంగా బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు కార్తికచంద్రారెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. బోనాల వేడుకలు హాజరు కావడం ఎంతో సంతోషంగా ఉందని కార్తికరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు ఉమాకాంత్, ప్రధాన కార్యదర్శి రమేష్, బీజేపీ సీనియర్ నాయకులు రాజేష్, కృష్ణ, రాజు పాల్గొన్నారు.

వైద్యులకు వైద్యరత్న పురస్కారాల ప్రదానోత్సవం

వైద్యరత్న పురస్కార గ్రహీతలతో బండప్రకాష్, దైవజ్ఞశర్మ, మల్లికార్జునరావు, రాఘవ తదితర అతిథులు

రవీంద్రభారతి, జూలై 31 ప్రభాతవార్త : సమాజంలో మానవ ప్రాణాలను కాపాడుతున్న వైద్యవృత్తి పరమపవిత్రమైనది, కరోనాలాంటి ఎన్నో విపత్కర పరిస్థితుల్లో డాక్టర్లు తమ కుటుంబాలను వదిలి, ప్రాణాలు ఫణంగాపెట్టి అహోరాత్రులు చేసిన విశిష్ట సేవలు అనితరసాధ్యమని కొనియాడిన తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ వైద్యరంగంలో తెలంగాణ అభివృద్ధి దిశలో పయనిస్తుందని, రాష్ట్రంలో ప్రస్తుతమున్న వైద్యకళాశాలలకు అదనంగా కొత్త వైద్యకళాశాలలను ప్రారంభించి డాక్టర్ల సంఖ్య, డాక్టర్ పేషెంట్ నిష్పత్తి పెంచి అత్యుత్తమ వైద్యసేవలందించడానికి ప్రభుత్వ వైద్యశాలలు, బస్తీదవఖానాలను ఏర్పాటుచేసి ప్రజలచెంతకు వైద్యాన్ని చేరుస్తుందని తెలిపారు. డాక్టర్లు ప్రభుత్వానికి నిర్దిష్టమైన సూచలివ్వడంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రజలకు వైద్యసేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన బండా ప్రకాష్, గౌరవ అతిథులు ఆర్ఎస్వి.భద్రినాథ్, డా. ఎ.వి.స్వామి, డా. అశీష్‌చౌహాన్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎ.మల్లికార్జున్‌రావు, కార్యదర్శి రాఘవ పాల్గొన్నారు

భారతీయులకు సదా స్మరణీయులు పింగళి వెంకయ్య

పింగళి వెంకయ్య చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఆచార్య కొలకలూరి ఇనాక్

చిక్కడపల్లి, జూలై 31 ప్రభాతవార్త: దేశ ప్రజలందరూ గర్వపడేలా త్రివర్ణ జాతీయ పతాకాన్ని రూపొందిం చిన పింగళి వెంకయ్య భారతీ యులకు సదా స్మరణీయులు అని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యా లయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో కార్యక్ర మంలో భాగంగా భారతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతి సభ గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య కొలకలూరి ఇనాక్ పింగళి వెంకయ్య చిత్రపటా నికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రసంగించారు. ఈ కార్యక్ర మంలో సాహితీవేత్త తంగిరాల చక్రవర్తి, సంఘసేవకులు ఎస్‌బి.రామ్, ఆధ్యాత్మిక సంగీత గురువు బికె.అపర్ణ తదితరులు పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్య సైనిక ఉద్యోగం వదిలి గాంధీజీ మార్గంలో జాతీయ ఉద్యమాలలో వెంకయ్య పాల్గొన్నార న్నారు. గాంధీజీ సూచన మేరకు త్రివర్ణ పతాకం రూపొందించారని వివరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ పదవులు, బిరుదులు ఆశించని నిస్వార్థ దేశ ప్రేమికుడు వెంకయ్య అని కొనియాడారు.

సివరేజ్,మంచినీటి సమస్యలు పరిష్కరించాలి : కొంతం దీపిక

అడ్డగుట్ట,జూలై 31 ప్రభాతవార్త: మోండా డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సివరేజ్,మంచినీటి సమస్యల పరిష్కారంపై తగు చర్యలు తీసుకోవాలని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక జలమండలి జిఎం ప్రభుకు విజ్ఞప్తి చేశారు. సోమవారం జిఎంతో సమావేశమై డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో ఎదు ర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు.

తాను ఎమ్మెల్యే అయ్యాకనే అంబర్‌పేట అభివృద్ధి: ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

గంగానగర్‌లో సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, చిత్రంలో గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త: అంబర్‌పేట నియోజకవర్గం నుండి తాను ఎమ్మెల్యేగా గెలిచాకనే అంబర్‌పేట అభివృద్ధిలో దూసుకువెళ్తున్నదని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. సోమవారం గోల్నాక డివిజన్ పరిధిలోని గంగానగర్‌లో 18లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం గంగానగర్ బస్తీలో పర్యటించి స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తన నాలుగేళ్ల హయాంలో అంబర్‌పేటలో ఎక్కడ చూసినా అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు కనిపిస్తున్నాయని చెప్పారు. నియోజకవర్గంలో ఎక్కడ ఎవరికి ఏ సమస్యలు వచ్చినా నేరుగా తనను సంప్రదించవచ్చని కోరారు. కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గంగానగర్ బస్తీవాసుల కోరిక ఇక్కడ సిసి రోడ్డు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ కమిటీ నాయకులు లింగంగౌడ్, నర్సింగ్ యాదవ్, వెంకటేష్, శివ, మహేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్ము శ్రీను, జనార్థన్, బుచ్చిరెడ్డి, అరవింద్, మహేష్, దేవేందర్, లక్ష్మణ్‌గౌడ్, గోపాల్, ఆర్కేబాబు, ప్రభాకర్, చారి, శ్రీను, లింగంయాదవ్, సురేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాములబస్తీలో 39.50లక్షలతో సిసి రోడ్డు పనులు..

బాగ్‌అంబర్‌పేట డివిజన్ పరిధిలోని పాములబస్తీలో 39.50లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు పనులను సోమవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రారంభించారు.

తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డిని కలిసి సన్మానిస్తున్న మేరు యువజన సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు పోల్కాం శ్రీనివాస్ మేరు

విద్యార్థి సంఘాల నాయకులను అడ్డుకోవడం విచారకరం

విద్యార్థి నాయకుడు చిరుమర్తి రాజు

కెపిహెచ్‌బి కాలనీ, జులై 31, ప్రభాతవార్త : ప్రభుత్వం విద్యా సంస్థల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకోవడానికి విద్యార్థి నాయకులు కళాశాలలోకి వెళ్తే సిబ్బంది అడ్డుకోవడం విచారకరమని విద్యార్థి నాయకుడు చిరుమర్తి రాజు ధ్వజమెత్తారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, మోడల్ స్కూల్స్‌లలో ప్రైవేట్ వ్యక్తులను విద్యార్థి సంఘాలను రానీయకుండా నో ఎంట్రీ బోర్డులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.

మారేడ్‌పల్లి ఇన్‌స్పెక్టర్‌గా తిమ్మప్ప

కంటోన్మెంట్, జూలై 31 ప్రభాతవార్త: నేరాల అదుపు, శాంతి భద్ర తల పరిరక్ష ణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటామని మారేడ్‌పల్లి నూతన ఇన్ స్పెక్టర్ జి.తిమ్మప్ప తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మారేడ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో నేరాల అదుపు,శాంతి భద్రతల పరిరక్షణకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తెచ్చినట్లైతే వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు పోలీసులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE:CITY CIVIL COURT: AT HYDERABAD
E.P.No.117 of 2021 IN O.S.No.1499 of 2018
Between:
ESAR ENTRADE LIMITED
Rep by its Director, Shiva Kumar Agarwal
...Decree Holder/Plaintiff.
AND
T.Satyanarayana
...Judgment Debtor/Defendant
To
Mr.T.Satyanarayana, S/o. Late. T.Mallesha,
Aged: 50 Yrs, Occ: Service, R/o.H.No.1-3-448/3, Kavadiguda, Hyderabad.
Take Notice that the above said Decree holder has filed the above E.P.No.117 of 2021 in O.S.No.1499 of 2018 on the file of V SENIOR CIVIL JUDGE: City Civil Court at Hyderabad. The Said E.P is filed for execution of Judgment and dcree dt: 26.11.2020 passed in the suit vide O.S.No. 1499/2018. You are Judgment Debtor in the above E.P.The Hon'ble V Senior Civil Judge: City Civil Court at Hyderabad ordered service of notice through paper publication. In the compliance of the order of the court the present notice is published. The above matter is posted on 7.08.2023 for your appearance. If you failed to appear on the said date the matter will be decided ex-parte.
(BY ORDER OF THE COURT)
M/s.VINOD SINGH,
Advocates
Office: Flat No.001, 3-4-841, Castle Homes, Barkatpura, Hyderabad-27.
Cell: 9291300606
Email: Vinod.singhadv@yahoo.com
Counsel for the Plaintiffs

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD
OS.NO:4466 OF 2022
BETWEEN:
SRI. ANKARAPU KAILASAPATHI, S/O. SAYABU ... APPELLANT
AND
MOHAMMED FASIUDDIN, S/O. LATE MOHAMMED NIZAMUDDIN ...RESPONDENT
TO,
MOHAMMED FASIUDDIN, S/O. LATE MOHAMMED NIZAMUDDIN, R/O. H.NO. 16-2-59/1/B3, AKBAR BAZAR, MALAKPET, HYDERABAD-500036.
...RESPONDENT
PLEASE TAKE NOTICE THAT THE ABOVE NAMED PLAINTIFF HAS FILED THE ABOVE SUIT FOR SPECIFIC PERFORMANCE OF AGREEMENT OF SALE DT.06-05-2022. TO EXECUTE AND REGISTER A SALE DEED IN FAVOUR OF THE PLAINTIFF IN RESPECT OF THE SUIT SCHEDULE PROPERTY& FOR OTHER RELIEF ETC.THE SAME IS COMING FOR YOUR APPEARANCE ON 09-08-2023. YOU ARE HEREBY DIRECTED TO APPEAR BEFORE THE HON'BLE X JUNIOR CIVIL JUDGE. CITY CIVIL COURT. AT HYDERABAD, IN THE ABOVE SUIT EITHER IN PERSON OR THROUGH YOUR ADVOCATE ON 09-08-2023 AT 10.30 AM., FAILING WHICH THE MATTER WILL BE DECIDED IN YOUR ABSENCE.
SCHEDULE PROPERTY
ALL THE CELLAR PORTION BEARING PREMISES PORTION. ADMEASURING 24 X 39 EQUIVALENT TO 936 SQ.FT, WITH UNDIVIDED SHARE LAND 10 SQ.YARDS OUT OF 272 SQ.YARDS KNOWN AS "DEVI CHAMBERS" IN THE PREMISES BEARING NO.1-1-80/3, SITUATED AT R.T.C."X" ROADS, MUSHEERABAD, HYDERABAD AND BOUNDED BY NORTH:NEIGHBOURS BUILDING SOUTH:ROAD OPEN TO SKY. EAST: ROAD OPEN TO SKY, WEST: NEIGHBOUR PORTION.
("BY ORDER OF THE HON'BLE COURT")
HARIKISHAN KUDIKALA
ADVOCATE
OFFICE AT 14-41/1, S.N.COLONY, UPPAL, HYDERABAD-39.**CELL: 9848032504**

IN THE COURT OF THE HON'BLE X PRL. JUNIOR CIVIL JUDGE CUM IV ADDL, METROPOLITAN MAGISTRATE :: MEDCHAL-MALKAJGIRI DISTRICT (UPPAL), AT: L.B. NAGAR
O.S. NO. 435 / 2023
Between:
1) Smt. K. Saroja & Others ...Plaintiffs
And
1) The Tahsildar,
Uppal Mandal, Medchal-Malkajgiri District.
2) ALL CONCERNED ...Defendants
To,
All Concerned
Whomsoever it may concern, Please take notice that the Plaintiffs herein filed a Suit in O.S.No.435/2023, to declare the plaintiffs are legal heirs of deceased Sri. Kanjarla Raghava Charya in respect the schedule property. This Suit is filed against the ALL CONCERNED before the above said Hon'ble Court. The above said case stands posted to **16.08.2023** for appearance of any concerned / interested person. Hence, make it convenient to be present on the said date by 10.30 A.M. before the above said court. Otherwise the matter will be decided on merits in your absence.
SCHEDULE OF PROPERTY
All that the House Bearing No.2-20-5/31, On Plot No.87 Part, in Survey No.55, admeasuring 100 Sq.Yds, or 83.6 Sq.mts. Situated at Swaroopnagar, Uppal Village, Uppal Kalan Municipality, Uppal Mandal, (the then Ranga Reddy District), Present Medchal-Malkajgiri District, Telangana State and Bounded by: North: Plot No.86, South: Plot No.88, East: Plot No.87 & 82, West: 20' Wide Road.
(BY ORDER OF THE COURT)
Sd/- P. SRINIVASA RAO
Advocate
Flat No.A-14, G.F, Srinivas Heights Apts, Adarshnagar, Uppal, Hyderabad-39.
(M): 93466 66438

IN THE COURT OF THE HON'BLE PRINICIPLE JUNIOR CIVIL JUDGE, AT:: L.B. NAGAR (M.M. DIST)
O.S No. 393 OF 2023
Between:
1. Devaragari Mallesh, S/o Devaragari ChinnaBalaiah, Occ:Senior Citizen, Aged about 73 years, R/o H.No. 3-4-5,Rajendra Nagar Colony, Churuch Colony Road, Ramanthapur, Ranga Reddy Dist, Telangana-500013.
2. Vanguri Ailamma, W/o Vanguri Ailaiah, D/o. Devaragari Mallesh, Occ: House-Wife, Aged 39 years, R/o H.No.14-40, Nemaraugomla, Jameelapet, Nalgonda Dist -508126.
3. Devaragari Jangaiah, S/o. Devaragari Mallesh, Occ: Self Employee, Aged 38 years, R/o H.No: 6-67, Thummaiguda, Quthbullapur, Hayath Nagar Mandal, RangaReddy Dist, Telangana-501505.
...PLAINTIFFS
AND
1. The Tahasildhar, (Mandal Revenue Officer) Uppal Mandal, Medchal-Malkajgiri District.
2. All Concerned ...DEFENDANTS
Whereas the above named plaintiffs are filed the above case to declare the plaintiffs are the successors and only legal heirs of deceased Late. Devaragari Balamallamma, W/o. Devaragari Mallesh., and the above matter is posted on **03-08-2023** for appearance of any persons for objections. The Hon'ble court was pleased to direct to take out notice through paper publication. Hence, take notice as the case is posted on 03-08-2023 at 10.30 A.M, Kindly appear in persons or through your counsel on the said case date.
SCHEDULE OF PROPERTY
All that piece and parcel of land bearing House No: 4-5, admesauring 147 Sq.Yards or 122.89 Sq. Mtrs Situated at Rajendra Nagar Colony, Ramanthapur Village, Uppal Mandal,and Muncipality , Rangareddy Dist (Now it is Medchal-Malkajgiri Dist) , with in the jurisdiction of sub register of S.R.O Uppal, North: House of Sri. N. Anjaiah, South: House of Sri. Narsimha, East: House of Sri. D. Venkaiah, West: 18' Wide Road.
// By Order of the Court//
Sd/- BAZAR KIRAN KUMAR GOUD,
Advocate
OFFICE: 3-6-203/1, Street No: 15, Himayath Nagar, Hyd-500029.
Cont No. 9959143111.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATIOR, MEDCHA-MALKAJGIRI DITRICT AT: MEDCHAL.
DISPUTE NO. 60 OF 2023
BETWEEN:
M/s. SAMPATKAREE CHIT FUND PVT. LTD.,
....Disputant
Vs.
Mr.D.Bala Krishna & Others
....Opponents
To
1. Sri.D.Bala Krishna, S/o. D.Ramulu, Aged about Major, R/o. Plot.No.48, Street No.1, Vivekananda Nagar, Boduppal, Hyderabad-500 092.
2. Sri.P.Keshav, S/o. P.Madhu sudhan, Aged about Major, R/o. H.No.4D-292/1, Jawahar Nagar, Moulali, Hyderabad-40.
3. Sri.D.Shanthi Kumar, S/o. D.Kanakayya, Aged about Major, R/o. H.No. 5-12-41/102, Vijay Arcade, Mangapuram, Moulali, Hyderabad-40.
..... OPPONENTS
Whereas the above named Disputant the above claim petition filed against you, for recovery of Rs.3,01,505/-. The above claim petition is posted to dated 26-08-2023 for your appearance. You are hereby Notice to appear either in person or through pleader with your defence if any at 11.00A.M. On the above said date before the Hon'ble Deputy Registrar of Chits, failing which the above said claim petition will be heard and determined exparte.
"BY ORDER"
(ARBITRATOR AND DISTRICT/ DEPUTY REGISTRAR OF CHITS)
Smt.P.S.N.Padma
Advocates,
#No.1, Ist Floor, #29/482, Keshavanagar, Neredmet, Hyderabad-500 056

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATIOR,MEDCHA-MALKAJGIRI DITRICT AT: MEDCHAL.
DISPUTE NO. 59 OF 2023
BETWEEN:
M/s. SAMPATKAREE CHIT FUND PVT. LTD.,
....Disputant
Vs.
Mr.R.Venkatesh & Others
....Opponents
To
1. Sri.R.Venkatesh, S/o. R.Anjaiaj, Aged about Major, R/o. H.No.10-477/3/1, PVN Colony, Mirjalguda, Hyderabad.
2. Sri.S.Srinivasa Rao, S/o. S.Krishna Murthy, Aged about Major, R/o. H.No.5-13-233, Indira Nagar, H.b.Colony, Moulali, Hyderabad.
3. Sri.K.Prabhakara Rao, S/o. K.Prasad, Aged about Major, R/o. H.No.10-470, PVN Colony, Near Sub Station, Malkajgiri, Hyderabad-47.
4. Sri.J.J.Robertson, S/o. J.G.Sudhakar, Safilguda, Malkajgiri, Hyderabad-47.
..... OPPONENTS
Whereas the above named Disputant the above claim petition filed against you, for recovery of Rs.1,37,251/-. The above claim petition is posted to dated 26-08-2023 for your appearance. You are hereby Notice to appear either in person or through pleader with your defence if any at 11.00A.M. On the above said date before the Hon'ble Deputy Registrar of Chits, failing which the above said claim petition will be heard and determined exparte.
"BY ORDER"
(ARBITRATOR AND DISTRICT/ DEPUTY REGISTRAR OF CHITS)
Smt.P.S.N.Padma
Advocates,
#No.1, Ist Floor, #29/482, Keshavanagar, Neredmet, Hyderabad-500 056

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATIOR,MEDCHA-MALKAJ

లింగోజిగూడ లో రూ. 3.16కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం : ఎమ్మెల్యే

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

సైదాబాద్, జూలై 31 ప్రభాతవార్త : లింగోజిగూడ డివిజన్ లో రూ.3.16 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధిపనులకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సోమవారం మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. కామేశ్వర కాలనీలో రూ.36 లక్షలతో కమ్యూనిటీ హాల్, శిరిడిసాయినగర్‌లో రూ.15 లక్షలతో సిసి రోడ్లు, ధర్మపురి కాలనీలో రూ.45 లక్షలతో సిసిరోడ్లు, అధికారినగర్లో రూ.27లక్షలతో కమ్యూనిటీ హాల్, అల్తాఫ్ నగర్‌లో రూ.66 లక్షలతో ఓపెన్ డ్రైన్ మరమ్మత్తు పనులు, మైత్రినగర్‌లో రూ.23లక్షలతో వాటర్‌డ్రైన్ నిర్మాణపనులకు, ఎస్బిహెచ్-3 వెంచర్‌లో రూ.70లక్షలతో సిసి రోడ్డు పనులకు, ఎల్బీనగర్ ఓల్డ్ విలేజ్ లో రూ.34లక్షలతో సీ.సీ.రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరించి ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా పని చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వరప్రసాద్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు లక్ష్మీప్రసన్న, డివిజన్ నాయకులు, ఉద్యమకారులు, మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

అవినీతిమయంలో కూరుకుపోయిన రాష్ట్ర ప్రభుత్వం : మాజీ ఎమ్మెల్యే చింతల



వరద ప్రవాహాన్ని పరిశీలిస్తున్న రామచంద్రారెడ్డి, రామచంద్రారావు, భాగ్యలక్ష్మి

మలక్‌పేట, జూలై 31 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అవినీతి మయంలో కూరుకుపోయిందని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆరోపించారు. మలక్‌పేట నియోజకవర్గంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, మూసారాంబాగ్, సైదాబాద్‌డివిజన్ల కార్పొరేటర్లు బొక్క భాగ్యలక్ష్మి, కొత్తకాపు అరుణరవీందర్ రెడ్డి, భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సురేడ్డి సురేందర్‌రెడ్డి తదితరులు చాదర్‌ఘాట్, మూసారాంబాగ్‌ల మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించి ప్రజలు పడుతున్న ఇబ్బందులను, కలిగిన నష్టాలగురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూసీ ప్రక్షాళనకు కోట్లాది రూపాయలు కేటాయించిందని కాని రాష్ట్ర ప్రభుత్వం మూసీ ప్రక్షాళన చేస్తామని ఇప్పటివరకు చేయలేదని, నిధులు దారి మళ్లించిందని వారు పేర్కొన్నారు. హడ్కో నుండి తీసుకున్న నిధులతో డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మిస్తామన్నారు. ఆ నిధులు ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. తర్వలో 20 వేల మందితో ఉద్యమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సందడి సురేందర్‌రెడ్డి, లింగాల హరిగౌడ్, గౌర దేవేందర్, రాంకోటేశ్వర రావు, యాదగిరిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నిరంజన్, గణేష్, రాజుముదిరాజ్, చందు, వినోద్, బొక్క మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమ్మవారి ఫలహార బండి ఊరేగింపు

వనస్థలిపురం, జూలై 31 ప్రభాతవార్త : బోనాల పండుగ సందర్భంగా ఆదివారం రాత్రి హస్తినాపురం డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పండాల రాజశేఖర్‌గౌడ్ ఆహ్వానంమేరకు హస్తినాపురంలోని శ్రీ కంఠ మహేశ్వరస్వామి భక్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు వేడుకలలో ఎల్బీనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ ముఖ్యఅతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఫలహారం బండి ఊరేగింపు వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకలలో శేఖర్‌గౌడ్, ప్రకాష్‌గుప్తా, ఊడుగు లింగం గౌడ్, శ్రీనివాసచారి, హనుమంతు, సాయి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా ఉంటాం

కమల్‌నగర్‌లో పర్యటిస్తున్న లింగాల హరిగౌడ్ తదితరులు

మలక్‌పేట, జూలై 31 ప్రభాతవార్త : వరద బాధితులకు అండగా ఉంటామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, రాష్ట్ర ఓబిసి మీడియా ఇంచార్జి లింగాల హరిగౌడ్ పేర్కొన్నారు. కమల్‌నగర్, శంకర్‌నగర్, మూసారాంబాగ్ బ్రిడ్జి, చాదర్‌ఘాట్ తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించి వరద బాధితుల సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద లవల్ల నీరు ఇళ్లలోకి ప్రవేశించడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని కమల్‌నగర్‌లో పురాతన ఇళ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని ప్రభుత్వానికి పలుమార్లుతెలిపిన ఎటువంటిచర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. అదే విధంగా మూసీ పరివాహక ప్రాంతం వెంబడి రిటైనింగ్ వాల్ నిర్మాణం, చాదర్‌ఘాట్, మూసారాంబాగ్‌ల వద్ద నూతన బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టాలన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ : లచ్చిరెడ్డి

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

వనస్థలిపురం, జూలై 31 ప్రభాతవార్త : బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలను డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. సమాజంలో జీవితాలను మార్చేది చదువేనని చదువు చాలా గొప్పదని విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లీలారాణి, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రహదారుల పక్కన చెత్త వేయకండి

చెత్త వేస్తున్న వ్యక్తికి కౌన్సిలింగ్ ఇస్తున్న కమిషనర్ వాణి తదితరులు

సరూర్‌నగర్, జూలై 31 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రహదారుల పక్కన చెత్త వేయవద్దని కమీషన్ వాణి కోరారు. స్వచ్ఛ కార్పొరేషన్ కార్యక్రమంలో భాగంగా కమీషనర్ ఆధ్వర్యంలో డివిజన్లలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి సానిటరీ ఇన్స్‌పెక్టర్ ఎం.కృష్ణ తదితరులు డివిజన్లలో పర్యటించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అయితే జిల్లెలగూడ కల్లు కంపౌండ్ సమీపంలో రోడ్డుపై చెత్త వేస్తున్న పలువురికి రూ.200చొప్పున జరిమానా విధించారు. కాగా స్పెషల్ డ్రైవ్‌ను పరిశీలించిన కమీషనర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్‌లో పరిశు భ్రతకు ప్రాధాన్యత నివ్వాలని ప్రజలను కోరారు. చెత్తను ఇళ్ళ వద్దకు వచ్చే చెత్త రిక్షాల సిబ్బందికి ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గ చివరి కాలనీవరకు మౌళిక సదుపాయాలు కల్పిస్తాం : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

హయత్‌నగర్, జూలై 31 ప్రభాతవార్త: నగర శివారు చివరి కాలనీవరకు కనీస మౌళిక సదుపాయాలు కల్పించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. హయత్‌నగర్ నుంచి కుంట్లూర్ వెళ్లేదారిలో ఉన్న దత్తాత్రేయనగర్ కాలనీలో సోమవారం ఆయన సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీరు, డ్రైనేజీ పనులను పూర్తిచేసిన తరువాత సీసీరోడ్లు, ఇతర పనులను చేపట్టి ప్రజలకు సమస్యలు లేకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామతిరుమల్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్, నాయకులు గుడాల మల్లేష్, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కాలనీలలో సమస్యలు పరిష్కరించాలని ఉప కమిషనర్‌కు వినతి : కార్పొరేటర్ శ్రీవాణి

ఉప కమిషనర్ అరుణ కుమారికి వినతిపత్రం అందజేస్తున్న శ్రీవాణి

ఎల్.బి.నగర్, జూలై 31 ప్రభాతవార్త : వర్షాల కారణంగా కాలనీలలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయా సమస్యలను పరిష్కరించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. స్థానిక కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం సరూర్‌నగర్ సర్కిల్ ఉప కమిషనర్ అరుణ కుమారిని కలిసి కార్పొరేటర్ వినతి పత్రాన్ని అందజేశారు. డివిజన్లోని పలు సమస్యల గురించి ఉప కమిషనర్‌తో ఆమె చర్చించారు. నాలాలల్లో పూడికలు పూర్తిగా తీయించాలని, చుట్టుపక్కల రోడ్లలో చెత్త మట్టి లేకుండా శుభ్రం చేయించాలని కోరారు. జేబీకాలనీ హనుమాన్‌గుడి నాలా, క్రాంతినగర్‌కాలనీలో పైప్ లైన్ మరమ్మతులు చేయించాలని, విజయపురి కాలనీలో నాలా గోడ తొలగించి చైన్ లింకు నిర్మించాలని, వెంకటేశ్వర కాలనీ రోడ్ నెంబర్ 17లో నాలాలో పూడికలు పూర్తిగా తీసి పైప్ లైన్ విస్తరించాలని కోరామని తెలిపారు. మంజూరైన కొత్త రోడ్ల పనులు త్వరగా ప్రారంభించాలని తెలిపారు.

సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కమిషనర్ శ్రీకాంత్

తుర్కయంజాల్, జూలై 31 ప్రభాతవార్త: ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో, కలుషితనీటితో సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదముందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ పేర్కొన్నారు. పారిశుద్ధ్య విభాగంతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయిలో తీసుకోవాల్సిన పారిశుధ్య జాగ్రత్తలపై సమీక్ష జరిపారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని, మున్సిపల్ సిబ్బంది డ్రైనేజీ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలని, దోమ లార్వాలను నివారించే రసాయనాలను, బ్లీచింగ్ పౌడర్‌ను వాడాలని తెలిపారు. త్వరలో వైద్య విభాగ అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నరసింహులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, భానుమతి, జవాన్లు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు

పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న కౌన్సిలర్ విద్యావతి

హయత్‌నగర్, జూలై 31 ప్రభాతవార్త: వార్డు పరిధిలోని అన్ని కాలనీలకు పైప్ లైన్ వేయించి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తానని పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావతి విజేందర్ రెడ్డి అన్నారు. వార్డుపరిధిలోని మారుతీనగర్, కాకతీయనగర్, శ్రీనగర్ కాలనీలలో కృష్ణానీటి సరఫరా కోసం నూతనంగా ఏర్పాటుచేయనున్న పైప్ లైన్ పనులకు ఆమె సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శివారులో కాలనీలు విస్తరిస్తున్నాయని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కనీస మౌళిక సదుపాయాలను కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కార్యక్రమంలో నాయకులు సంతోష్‌గౌడ్, నిరంజన్ రెడ్డి, రాజుముదిరాజ్, బైల్సింగ్‌నాయక్, నరేందర్‌రెడ్డి, కోటేశ్వరరావు, తిరుమల్ పాల్గొన్నారు.

గ్రీన్ పార్క్ కాలనీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా జగన్ రెడ్డి ఎన్నిక

సైదాబాద్, జూలై 31 ప్రభాతవార్త: లింగోజిగూడ డివిజన్ గ్రీన్ పార్క్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా కె.జగన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా కె.ఆర్. మహిపాల్‌రెడ్డి, కోశాధికారిగా ఎం.రవీందర్‌రెడ్డి, ఎ బ్లాక్ కార్యనిర్వాహక కార్యదర్శిగా కె.దేవేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా బి.మోహన్‌రెడ్డి, బి.నారాయణరెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా ఎం.మధుసూదన్, ఈ. అంజయ్యగౌడ్, బి, సి బ్లాక్ కార్యనిర్వాహక కార్యదర్శిగా బి.సుదర్శన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా టి. చంద్రగుప్త, జె.లింగరాజు, సంయుక్త కార్యదర్శులుగా ఎస్ శ్రీకాంత్‌రెడ్డి, జి.భాస్కర్‌గుప్తా, గౌరవాధ్యక్షుడిగా పి.వెంకట్‌రెడ్డి, చీఫ్ అడ్వైజర్స్‌గా ఎం.రామయ్య, ఈ.వెంకట్‌రెడ్డి, లీగల్ అడ్వైజర్‌గా పి.వెంకట్‌రెడ్డి ఎన్నికయ్యారు.

పేద హృద్రోగ రోగి చికిత్సకు మంత్రి సాయం

లబ్ధిదారుడికి చెక్కును అందజేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, జూలై 31 ప్రభాతవార్త: హృద్రోగంతో బాధపడుతున్న ఓ పేద వ్యక్తికి మంత్రి సబితా ఇంద్రారెడ్డి సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించి ఆదుకున్నారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వడివిజన్‌లోని శ్రీ సాయి కృపానగర్‌కు చెందిన రాజశేఖర్ ఇటీవల గుండెకు సంబంధించిన వ్యాధితో ఆసుపత్రిలో చేరాడు. అయితే వైద్య ఖర్చులు అధికం కావడంతో కుటుంబ సభ్యులు కార్పొరేటర్ ఎనుగుల అనిల్‌యాదవ్‌ను ఆశ్రయించగా ఆయన మంత్రి సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలో సిఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్న రాజశేఖర్‌కు మంత్రి సిఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ.60వేలను మంజూరు చేయించారు. కార్పొరేటర్ అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో మంత్రి చేతుల మీదుగా మంజూరైన చెక్కును తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కార్పొరేటర్ లార్డ్స్ బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మూడుగుళ్ళ బోనాల ఉత్సవాలు

ఉత్సవాలలో పాల్గొన్న దేప సురేఖ భాస్కర్‌రెడ్డి దంపతులు తదితరులు

ఎల్.బి.నగర్, జూలై 31 ప్రభాతవార్త : ఆర్కేపురం డివిజన్ విజయపురి కాలనీ అమ్మవార్ల (మూడు గుళ్ళ) ఉత్సవకమిటీఅధ్యక్షులు పున్న గణేష్‌నేత, ప్రధాన కార్యదర్శి బండి మధుసూదన్ రావు, ఉపాధ్యక్షుడు గట్ల రవీంద్ర అధ్వర్యంలో బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ మైసమ్మ ఫలాహార బండి ఊరేగింపులో ఆర్కేపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ దేప సురేఖ భాస్కర్‌రెడ్డి, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ఐ శివ, తలాటి రమేష్‌నేత, కృష్ణారెడ్డి, బొడ్డుపల్లి మహేందర్, ఏవి రావు, ఆనంద్, హనుమంతరావు, విజయ్, నగేష్ నేత, శ్రీకాంత్, శ్రీకాంత్‌రెడ్డి, పున్న దినేష్, అనుదీప్, నగేష్, సంతోష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మల్లాపూర్‌లో జిల్లా కాంగ్రెస్ బిసి ఐక్య వేదిక సమావేశం : చల్లా నర్సింహారెడ్డి

సరూర్‌నగర్, జూలై 31 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం మల్లాపూర్‌లోని వైఎఆర్ (యెలే ృటి అమరేందర్‌రెడ్డి) గార్డెన్స్‌లో మంగళవారం రంగారెడ్డి జిల్లా బిసి ఐక్య వేదిక సమావేశం జరుగుతుందని డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి తెలిపారు. జిల్లెలగూడ మంద మల్లమ్మ చౌరస్తా సమీపంలోని డిసిసి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం ఉదయం 10 గంటలకు బిసి ఐక్యవేదిక సమావేశం ప్రారంభమవుతుందనీ కీలకమైన ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ప్రముఖ బిసి కాంగ్రెస్ నాయకులు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని కాంగ్రెస్ బిసి నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని చల్లా నర్సింహారెడ్డి కోరారు. కార్యక్రమంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిద్దెల జితేందర్, టిపిసిసి అధికారప్రతినిధి సతీష్, ప్రధానకార్యదర్శి జైపాల్, సీనియర్ నాయకులు ఇసి శేఖర్‌గౌడ్, కొత్తకురుమ శివకుమార్, దర్శన్, మానయ్య, ఆవుల యాదయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల సమస్యలు తీర్చాలని చీఫ్ సెక్రటరీకి కార్పొరేటర్ల వినతి

చీఫ్ సెక్రటరీ శాంతికుమారికి వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్లు ఎం.రజితరెడ్డి, శిరీషారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, విజయ తదితరులు

ఉప్పల్, జూలై 31 ప్రభాతవార్త : నగరంలో లోతట్టు ప్రాంతాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలువురు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్పొరేటర్లు మందముల్ల రజిత పరమేశ్వర్ రెడ్డి, దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, విజయారెడ్డి, సింగిరెడ్డి శిరీషా సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నగరంలో కేవలం లోతట్టుప్రాంతాల్లోనే కాకుండా మిగతా ప్రాంతాల్లో కూడా వర్షంతో ఇబ్బందులు వస్తున్నాయన్నారు. కాలనీలో కాకుండా ప్రధాన రహదారులు సైతం దెబ్బతిన్నాయని, నగరంలో ప్రజా రవాణాకు తీవ్ర ఇబ్బందిగా మారిందని పేర్కొన్నారు. సమస్య పరిష్కారానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని విన్నవించారు. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు ఎం.పరమేశ్వర్‌రెడ్డి, బి.బ్లాక్ అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్వమత సామరస్యం బిఆర్ఎస్ తోనే సాధ్యం



బండారి లక్ష్మారెడ్డికి జ్ఞాపిక అందిస్తున్న ఖాజా పాషా తదితరులు

కుషాయిగూడ, జూలై 30 ప్రభాతవార్త : సర్వమత సామరస్యం బిఆర్ఎస్‌తోనే సాధ్యమని బీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గ రాష్ట్ర నాయకులు, బిఎల్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. హ్యూమన్ రైట్స్ కార్యదర్శి ఖాజా పాషా నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సిఎం కేసీఆర్ అమలు జరుపుతున్న సర్వమతఆదరణ సంక్షేమ పథకాలు అన్ని మతాల వారికి సమచిత న్యాయం చేయగలిగాయని వాటి ప్రచారానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నవీన్‌గౌడ్, ఇంద్రయ్య, సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వివక్ష వల్లే కారిడార్ పనుల జాప్యం

కారిడార్ పనుల జాప్యానికి నిరసనగా ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్, డా.శిల్పారెడ్డి, కార్పొరేటర్లు చేతన, శ్రీవాణి తదితరులు

ఉప్పల్, జూలై 31 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం వివక్ష వల్లే ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు జాప్యం అవుతున్నాయని మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆరోపించారు. ఎలివేటెడ్ కారిడార్ కోసం కేంద్రం నిధులు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం పనులు జాప్యం చేస్తుందని ఈ మేరకు సోమవారం ఉప్పల్‌లో ఎలివేటెడ్ కారిడార్ పనుల జాప్యానికి నిరసనగా భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్వీఎస్ఎస్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ఎలివేటెడ్ కారిడార్ రోడ్డు మరమ్మతులు కోసం రూ.కోటి 69 లక్షలు నిధులు మంజూరు చేసిందని, వారం రోజుల్లోగా పనులు ప్రారంభించకపోతే ఉప్పల్‌లో భారీఎత్తున నిరసన కార్యక్రమాలు, బంద్ చేపడుతామని హెచ్చరించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో మాట్లాడి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. కారిడార్ పనుల విషయంలో మంత్రి కేటిఆర్ కావాలనే జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. ఉప్పల్ ప్రజల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ మహంకాళి ఆలయం నుంచి నల్ల చెరువు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బండారు శ్రీవాణి, కక్కిరేణి చేతన, బిజెపి అర్బన్ మహిళా అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డి, సీనియర్ నాయకులు గొరిగె కృష్ణ, మహంకాళి లక్ష్మణ్, దేవసాని బాలచందర్, గోనె శ్రీకాంత్, రావుల బాలకృష్ణగౌడ్, రెవల్లి రాజు, రెడ్డిగారి దేవేందర్‌రెడ్డి, యాదగిరి, నగేష్‌గౌడ్, కార్తిక్, సంపత్, సోమశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీలంక దేశంలోని శక్తి పీఠం శాంకరి అమ్మవారికి ఉప్పల ప్రత్యేక పూజలు

ఎల్.బి.నగర్, జూలై 31 ప్రభాతవార్త : ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ఉప్పల శ్రీనువాస్‌గుప్తా నేతృత్వంలో శ్రీలంకలోని ఆష్టదశ శక్తి పీఠాలలో ఒకటి అయిన శాంకరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ నుండి 150 మందితో కూడిన బృందం తెలంగాణ సంప్రదాయం ప్రకారం అమ్మవారికి ఓడి బియ్యం పోసి, చీరెలు, సారె, పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఆయన సతీమణి స్వప్న ఆధ్వర్యంలో 61 మంది మహిళలతో కూడిన బృందం ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధ్దించి అభివృద్ధి పథంలో ముందుకు దూసుకు పోతున్న తెలంగాణ రాష్ట్రానికి మూడవసారి ముఖ్య మంత్రిగా కెసిఆర్ గెలుపొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐపిఎఫ్ మహిళా విభాగం రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు చందా భాగ్యలక్ష్మి, ఐపిఎఫ్ ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్‌గుప్తా, కోశాదికారి కోడిపాక నారాయణ, జెడ్పీటిసీ సబ్యురాలు మెఘమాల ప్రభాకర్, భద్రకాళి దేవస్థానం మాజీ ధర్మకర్త తోడుపూనూరి వీరన్న, రామప్ప దేవాలయం మాజీ ధర్మకర్త యలగందుల శ్రీధర్, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

మలక్‌పేట నూతన ఇన్‌స్పెక్టర్‌గా శ్రీనివాస్

నూతన ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్

మలక్‌పేట, జూలై 31 ప్రభాతవార్త : మలక్‌పేట పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా జి.శ్రీనివాస్ నియమితులయ్యారు. నగర ఎస్‌బి నుండి జి.శ్రీనివాస్ బదిలీపై మలక్‌పేట ఇన్‌స్పెక్టర్‌గా విచ్చేసి ఆదివారం రాత్రి ఇన్‌స్పెక్టర్‌గా పదవీబాధ్యతలు చేపట్టారు. మలక్‌పేట ఇన్‌స్పెక్టర్‌గా కె.శ్రీనివాస్‌ను సర్వే సరెండర్ టూ ఐజిపి ఎంజడ్-2కు బదిలీ చేసారు. నూతన ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల కర్తవ్యమన్నారు. ప్రజలకు ఎల్లవ